నేడు యథావిధిగా స్పందన

రాయచోటి : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి 'జగనన్నకు చెబుదాం – స్పందన' అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కూడా యథావిధిగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ గిరీష పిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు తమ విజ్ఞప్తులను సంబంధిత గ్రామ, మండల, డివిజన్లలో అధికారులకు ఇవ్వాలని ఆయన సూచించారు. ముఖ్యంగా మండల, డివిజన్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో నిర్వహించే స్పందనకు రాగలరని తెలిపారు. స్పందన కార్యక్రమం ప్రారంభానికి ముందు సోమవారం ఉదయం 9.45 గంటలకు అధికారులతో స్పందన పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. స్పందనకు సంబంధించి ఎస్ఎల్ఎ పరిధి దాటిన దరఖాస్తులు అన్నింటిని వెంటనే పరిష్కరించి పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై కూడా సమీక్షిస్తామన్నారు. అధికారులతో సహా స్పందనలో పాల్గొనే ప్రతి ఒక్కరూ కొవిడ్ ప్రోటోకాల్ తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.

కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను

రెగ్యులర్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

కాంట్రా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను, స్కీమ్ వర్కర్లను రెగ్యులర్ చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో సిఐటియు మండల సమన్వయ కమిటీ సమావేశం మండల కార్యదర్శి డి. భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంట్రాక్ట్ ఒప్పంద కార్మికులను రెగ్యులర్ చేస్తానని ఓట్లు దండుకుని అధికారం చేపట్టి హామీని విస్మరించడం సరైందని కాదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు మూడు లక్షలకు పైగా ఉద్యోగులు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిన ఏళ్ల తరబడి ప చేస్తున్నారన్నారు. వీరేగాక స్కీమ్ వర్కర్‌లు అయిన అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, విద్యుత్, గ్రామ పంచాయతీ, కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, వీరంతా తాము ఎప్పటికైనా రెగ్యులర్ అవుతామని ఆశగా ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. పైగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తీవ్ర ఆందోళనకు, అసంతృప్తికి దారి తీసిందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని ఇచ్చిన హామీ ప్రకారం. అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో తక్కువ వేతనాలతో జీవోలను విడుదల చేసి కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల శ్రమను దోచుకుంటున్నారుని విమర్శించారు. పెరిగిన నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు, కరెంటు ఛార్జీలు, రవాణా ఛార్జీలతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. వీటి పరిష్కారానికై అందరు కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు కొత్తగా వచ్చారని, ఏడాదే అయ్యిందంటూ మాంత్రి బొత్సా సత్యనారాయణ గారి వ్యాఖ్యలు సరైనవి కావని పేర్కొన్నారు. మంత్రి వాస్తవాలను తెలుసుకుని మాట్లాడటం మంచిదన్నారు. రాష్ట్రంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు దాదాపు 15 సంవత్సరాలుగా పని చేస్తున్నారని స్పష్టం చేశారు. నామమాత్రపు వేతనాలిచ్చి పని చేయించుకుంటూ కనీసం ఎన్ని ఏళ్ల నుంచి పనిచేస్తున్నారో తెలియని స్థితిలో మంత్రులు, అధికారులు ఉండటం శోచనీయం అన్నారు. కార్యక్రమం లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎ.వి. రమణ, మండల అధ్యక్షుడు బి. రెడ్డెయ్య, అంగన్వాడీ ఆశా నాయకులు, విజయ, నాగమణి, అరుణ, పద్మజ, కవిత, ముంతాజ్, ఆదిలక్ష్మి, విజయనిర్మల, సునీత ,రాణి, శోభ, పుష్ప గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు

ఆరోగ్యశ్రీ సేవలతోనే స్వస్థత సాధ్యం

- కార్డులు లేని వారికీ సేవలు అందిస్తాం
- ఆరోగ్య ఆసరాతో సర్జరీ రోగులకు ఆర్థిక సాయం
- ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ వి.బాలాంజనేయులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఆరోగ్యశ్రీ సేవలతోనే రోగులకు స్వస్థత సాధ్యం. ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రుల దగ్గర నుంచి ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే ఆరోగ్య శ్రీ కో- ఆర్డినేటర్, 104 కాల్‌సెంటర్, హెల్ప్‌డెస్క్, ఆరోగ్య మిత్రలను సంప్రదిస్తే పరిష్కారం లభిస్తుంది. రేషన్‌కార్డులు లేకపోవడం, కార్డు ల్లో పేర్లు నమోదు చేయకపోవడం వంటి సమస్యలు ఎదుర్కొనే రోగులకు సిఎంసి లెటర్ ద్వారా ఆరోగ్యశ్రీ సేవలకు అర్హత కల్పిస్తాం. రాష్ట్రప్రభుత్వం ఆరోగ్యశ్రీ విభాగంలోనికి మరిన్ని అదనపు వ్యాధులను చేర్చిన విషయాన్ని గమనంలో ఉంచుకోవాలని పేర్కొంటున్న ఆరోగ్యశ్రీ ఉమ్మడి జిల్లాల కో-ఆర్డినేటర్ డాక్టర్ వి.బాలాంజనేయులుతో ప్రజాశక్తి ముఖాముఖి...

ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ ఎన్ని?

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ పరిధిలో 43 హాస్పిటల్స్ ఉన్నాయి. ఇందులో ప్రభుత్వ ఆధ్వర్యంలో 12 హాస్పిటల్స్ ఉన్నాయి. ఇందులో మూడు హాస్పిటల్స్‌కు ఇటీవలే అనుమతి లభించింది. ఈలెక్కన 52 హెల్ప్‌డెస్క్‌ల్లో ఆరోగ్యమిత్రలు సేవలు అందిస్తున్నారు.

నెట్‌వర్క్ ఆస్పత్రులు వివరాలు చెప్పండి?

కడప నగరంలో 17, ప్రొద్దుటూరులో 10, జమ్మలమడుగులో 03, పులివెందుల్లో 05, కమలాపురంలో 01, మైదుకూరులో 02, బద్వేల్‌లో 02, రాజంపేటలో 02, రైల్వేకోడూరులో 01, రాయచోటిలో 02 హాస్పిటల్స్‌లో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయి.

ఆరోగ్యశ్రీ ఆపరేషన్ల సంఖ్య ఎంత?

2019 నుంచి 2023 ఆగష్టు నాటికి 2,51,093 మందికి ఆరోగ్యశ్రీ పథకం కింద పలువురు రోగులకు సేవలు అందించడ మైంది. రోజుకు 40 నుంచి 50 ఆపరేషన్ల లెక్కన నెలకు 1500 నుంచి 2000 ఆపరేషన్లు చేయిస్తున్నాం. ఈమేరకు రూ.538.33 కోట్లను చెల్లించడమైంది.

అత్యధిక సర్జరీ కేసులేమిటి?

రాష్ట్రప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద 3,255 వ్యాధులకు చికిత్సలు అందిస్తోంది. ఉమ్మడి కడప జిల్లావ్యాప్తంగా అత్యధికంగా ఆర్థోపె డిక్, గైనకాలజీ, కార్డియాలజీ, డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా చికిత్సలు చేయించుకుంటున్నారనేది ఓ అంచనా.

కార్డులు లేని, పేర్లు గల్లంతైన రోగుల పరిస్థితేమిటి?

ఒషన్‌కార్డులు లేని, పేర్లు గల్లంతైన పేద రోగులకు ఆరోగ్య శ్రీ పథకం వర్తించే ప్రయత్నం చేస్తున్నాం. ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స తీసుకోవాలనుకుంటున్న రోగులకు సిఎంసి లెటర్‌ను అంది ంచి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు సిఫారసు చేస్తాం.

'ఆసరా' పథకం అమలు ఎలా ఉంది?

నెట్‌వర్క్ ఆస్పత్రుల్లోని సర్జరీ రోగులు కోలుకునే సమ యాన్ని లెక్కించి రోజుకు రూ. 225 చొప్పున రూ.ఐదు వేల ను 24 గంటల్లోపు సర్జరీ రోగుల ఖాతాల్లో వేయడం జరుగుతోంది. దీని ఆసరాతో రోగుల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గడంతోపాటు త్వరగా కోలుకునే అవకాశం ఉంది.

'ఆసరా' లబ్ధిదారుల సంఖ్య, వెచ్చించిన వ్యయమెంత?

ఆరోగ్యశ్రీ ఆసరా కింద 1519 వ్యాధులు ఎంపిక చేయడ మైంది.ఇందులో 1,8,667 మంది లబ్ధిదారులకు రూ.67.06 కోట్లు ఖర్చు చేశాం.

ఆరోగ్యశ్రీ రోగులు ఫిర్యాదు చేయాలనుకుంటే ఎలా?

ఆరోగ్యశ్రీసేవలు సక్రమంగా అందని పక్షంలో రోగులు హెల్ప్ డెస్క్, ఆరోగ్యమిత్ర, 104 కాల్‌సెంటర్లను ఆశ్రయించే సదుపాయం కల్పించాం.

నీరు అందక ఎండుదశకు చేరుకుంటున్న వేరుశనగ

ఖరీఫ్.. కుదేలు!

- జాడలేని వాన
- దుక్కిదున్ని.. విత్తనం వేసి..
- వర్షం కోసం రైతన్నల ఎదురు చూపులు
- నీరుగార్చిన నైరుతి రుతు పవనాలు

ప్రజాశక్తి-పీలేరు

ఈ ఏడాదీ వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. పగలు ఒడ గాల్పులు, రాత్రిళ్లు ఉక్కపోతలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అప్పుడప్పుడూ చల్లగాలులు వీస్తూ, నీలి మేఘాలు ఊరిస్తున్నాయే తప్ప, సకాలంలో చినుకైనా నేల రాల్చడం లేదు. వాన జాడ కోసం ఆకాశం కేసి చేస్తున్న అన్నదాత ఆశలు ఆవిరై పోతున్నాయి. ఈ ఖరీఫ్‌లో వేరుశనగ సాగు కోసం రైతన్నలు ఓ వైపు దుక్కిదున్ని సిద్ధం చేసుకున్న పొలాలు ఒక వైపు, చెమ్మగున్న మట్టిలో విత్తనం విత్తి.. నీరందక ఎండుతున్న పొలాలు మరోవైపు వారిని ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఇంకోవైపు పెరుగుతున్న వేరుశనగ చెట్లకు కలుపు తీస్తూ వర్షం కోసం ఎదురు చూస్తూ... అన్నదాతలు ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడు కూడా వర్షం కోసం ఎదురు చూడక తప్పడంలేదు. గతేడాది ఖరీఫ్ సీజన్ ఆరంభంలో కురిసిన వర్షాలు రైతన్నల గుండెల్లో ఆశలు రేపాయి. చివరికి వేరుశనగ అదునులో పదును వర్షమైనా కురవక విత్తనాలు విత్తుకోలేని పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఈ ఏడాదైనా సకాలంలో వర్షాలు కురుస్తాయేమో, ఖరీఫ్ సీజన్ ఆదుకుంటుందేమో, ఇన్నేళ్ళ తమ శ్రమకు తగిన ఫలితం దక్కి తాము చేసిన అప్పులు తీరుతాయని, ఆర్థిక ఇబ్బంధులు తొలగుతాయని భావించిన కర్షకులకు వర్షం కన్నీరు మిగిల్చే పరిస్థితులు పునరావృతం అవుతాయా... అన్న అనుమానాలు రైతన్నల్లో మొదలయ్యాయి. ప్రభుత్వం రైతులకు అందించే సబ్సిడీ వేరుశనగ విత్తనాలు తగినన్ని పంపిణీ చేశారు.

ఈ ఏడాది కూడా ఖరీఫ్ సీజన్ ప్రారంభ వర్షాలు ఊరిస్తూ అలకబూనాయి. కరుణిస్తాయని భావించిన నైరుతి రుతు పవనాలు కూడా అంతంత మాత్రంగానే వర్షించాయి. సహజంగా నైరుతి రుతు పవనాల ద్వారానే అధిక వర్షపాతం నమోదు కావాల్సి ఉంటుంది. మే నెలలో పలుకరించాల్సిన తొలకరి వానలు సైతం అలకబూని ఆలస్యంగా కురిశాయి.. అడపా దడపా కురిసిన వర్షాలతో ఖరీఫ్ రైతులు దుక్కులు దున్నుకున్నారు. ఈ సంవత్సరం జూన్15 నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. జూన్, జూలై రెండు మాసాల్లోనూ కొన్ని చోట్ల సాధారణ వర్ష పాతం కన్నా తక్కువే నామోదైంది. మరి కొన్ని చోట్ల సాధారణ వర్ష పాతమైనా నమోదు కాలేదు. కురిసిన అరాకొరా వర్షాలతోనే రైతులు కొందరు వేరుశనగ విత్తుకున్నారు. జూలై 15లోపే వేరు శనగను విత్తు కోవడానికి సరైన అదును సమయం. అప్పుడు విత్తనాలను విత్తుకున్న రైతులకే వర్షాలు కురిస్తే ఆశించిన మేరకు పంట దిగుబడి సాధ్యమౌతుంది.

పీలేరు వ్యవసాయ డివిజన్‌లో ఖరీఫ్ స్థితీ..గతీ

పీలేరు వ్యవసాయ డివిజను పరిధిలో పీలేరు నియోజకవర్గంలోని పీలేరు, కె.వి.పల్లి మండలాలు, చంద్రగిరి నియోజకవర్గంలోని చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాళెం మండలాలు, పుంగనూరు నియోజక వర్గం పరిధిలోని రొంపిచెర్ల, సదుం మండలాలు ఉండేవి. జిల్లా పునర్విభజనతో ప్రస్తుతం పీలేరు డివిజన్‌లో పీలేరు, కె.వి. పల్లి మండలాలు మాత్రమే మిగిలాయి. ఈ ప్రాంత రైతులు అత్యధికంగా వర్షాధారిత పంటలపైనే ఆధారపడి సాగు చేస్తారు. అందులోనూ ఈ ప్రాంత రైతులు వేరుశనగను ప్రధాన వాణిజ్య పంటగా ఎంచుకుంటారు. ఈ డివిజన్‌లో వేరుశనగ సాధారణ విస్తీర్ణం 5,729 హెక్టార్లు కాగా ఇప్పటి వరకు కేవలం 2,037 హెక్టార్లలో మాత్రమే రైతులు విత్తనాలు విత్తుకున్నారు. అదే విధంగా వరి సాగు సాధారణ విస్తీర్ణం 632 హెక్టార్లు కాగా అన్నదాతలు బోరు బావులపై ఆధార పడి కేవలం 291 హెక్టార్లలో మాత్రమే వరి సాగు చేస్తున్నారు. చెరకు, కంది, అనుములు, రాగి పంటలపై ఎవరూ ఆసక్తి చూపలేదు. డివిజన్ పరిధిలో ఆహార పంటల సాగు కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఈ ఏడాది పశుగ్రాసం కొరత కూడా ఏర్పడే ప్రమాదం ఉండవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పీలేరు వ్యవసాయ డివిజన్ పరిధిలోని పీలేరు మండలంలో సాధారణ వర్షపాతం 179 మిల్లీ మీటర్లు కాగా ఇప్పటి వరకు కేవలం 94 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కె.వి. పల్లి మండలంలో సాధారణ వర్షపాతం 144 మిల్లీ మీటర్లు కాగా 117 మిల్లీ మీటర్ల వర్శపాతం నమోదైంది. ఈ సారి వర్షాలు సాధారణ వర్షపాతం కన్నా తక్కువగా నమోదయ్యాయి. ఫలితంగా ఈ ఏడాది కూడా వేరుశనగ పంటతో తాము నష్ట పోనున్నామన్న ఆందోళనలో ఖరీఫ్ రైతన్నలు ఉన్నారు.

వేరుశనగలో మెలకువలు పాటిస్తే మంచి దిగుబడులు సాధ్యం

వేరుశెనగలో రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే అందుకు తగిన మెలకువలు అనుసరించాలని పీలేరు వ్యవసాయ డివిజన్ ఎడిఎ వై.వి. రమణరావు అంటున్నారు. 'ప్రజాశక్తి'తో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ రైతులు విత్తనశుద్ధికి ఇమ్డాక్లోరోఫిడ్‌ను కిలో విత్తనానికి 2మిల్లీలు, డైతేన్ ఎం–45 సిలీంద్ర నాసినిని కేజీ విత్తనానికి 3 గ్రాములు వంతున కలిపి సిద్ధం చేసుకోవాలన్నారు. పొలం చుట్టూ జొన్న 4 నుంచి 6 సాళ్ళు వత్తుగా వేసుకోవడం వల్ల హానిచేసే దోమ లోనికి ప్రవేశించ కుండా అవి అడ్డు కుంటాయని తెలిపారు. పొలంలోపల ప్రతి ఏడాదీ సాళ్ళు వేరుశనగకు అంతర్ పంటగా కందిని ఒక సాలు సాగు చేసుకోవడం వల్ల అధిక ఆదాయం లభిస్తుందని చెప్పారు. పొలంలో రెండు నుంచి మూడు సాళ్ళు అలసందను కీటకాల నివారణకు ఎర పంటగా వేసుకోవాలని తెలిపారు. పొలంలో అక్కడక్కడ 40 నుంచి 50 ఆముదం మొక్కలు నాటడం వల్ల లద్దెపురుగును గుడ్డు దశలోనే నివారించవచ్చని అన్నారు. వేరుశనగ విత్తిన 48 గంటలలోపు కలుపు మందు పెండిమెథాలిన్ పిచకారీ చేసుకోవడం వల్ల 20 రోజుల వరకు కలుపు రాకుండా చూసుకోవచ్చని పేర్కొన్నారు. ఒకవేళ విత్తే సమయంలో కలుపు మందు పిచకారీ చేసుకోనట్లయితే విత్తిన 20 రోజుల వయస్సులో ఇమాజీకాఫైర్ కలుపు మందు సమర్థవంతంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఎకరానికి 200 కిలోల జిప్సం వేరుశనగ విత్తే సమయంలో లేదా పూత సమయంలోగానీ చల్లుకున్నట్లయితే గింజ బరువు, నాణ్యత పెరుగుతుందన్నారు. వేరుశనగను ఆశించే వాటిల్లో అతి ముఖ్యమైంది ఎర్రగొంగళి పురుగని, వర్షం కురిసిన మరుసటి రోజు రాత్రి వేళలో రైతులు తమ పొలం గట్లపై సామూహిక మంటలు వేయడంవల్ల తల్లి రెక్కల పురుగును అరికట్టవచ్చని తెలిపారు. రైతులు ఈ సూచనలను పాటించి అధిక దిగుబడులను సాధించుకోవాలని ఆయన తెలిపారు.

వేరుశనగ పొలంలో కలుపు తొలగిస్తున్న కూలీలు

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపం సచివాయాలు

ప్రజాశక్తి - రాయచోటి

గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపంగా జగనన్న ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాలు నిలుస్తున్నాయని వైఎస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సంబేపల్లె మండలం రౌతుకుంట గ్రామ నూతన సచివాలయ భవనాన్ని డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపిపి ఆవుల నాగశ్రీ లక్ష్మీ, జడ్‌పిటిసి గొర్ల కవిత, ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గొర్ల ఉపేంద్రా రెడ్డి, గొర్ల రమేష్ రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణా రెడ్డి, సర్పంచ్ హసీనా ,నూర్, మాజీ సర్పంచ్ బయన్నలతో కలసి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా పారదర్శకంగా, ప్రతిష్టాత్మకంగా గ్రామ స్థాయిలోనే ప్రజలకు సేవలందిస్తున్నారని చెప్పారు. ప్రజా అవసరాల నిమిత్తం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా వ్యయ, ప్రయాసలు లేకుండా చేశారన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను అందచేస్తు న్నారన్నారు.గ్రామ సచివాలయాలకు కోట్లాది రూపాయలుతో శాశ్వత కార్యాలయ భవనాలను నిర్మించి పల్లెల మార్పుకు శ్రీకారం చుట్టారన్నారు .కార్యక్రమంలో ఎంపిడిఒ నరసింహులు, తహశీల్దార్ మహేశ్వరి భాయి పాల్గొన్నారు.

ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

రామాపురం : ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కార్ణపు విశ్వనాథరెడ్డి , జడ్‌పిటిసి సభ్యుడు మాసన వెంకటరమణ అన్నారు. మండల కేంద్రమైన రామాపురంలోని వెంకటేశ్వర హైస్కూల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం హోలిస్టిక్ హాస్పిటల్ డాక్టర్ నవీద్ అహ్మద్ గుండె వైద్య నిపుణులు వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ రకాల సంబంధించిన రోగులకు 100 మంది పైగా చికిత్సలు నిర్వహించారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

హత్యతో సంబంధం లేదు..

మా బిడ్డల్ని వదిలేయండి

ప్రజాశక్తి -రాయచోటి టౌన్

మదనపల్లిలో జరిగిన లెక్చరర్ రుక్సాన హత్య కేసులో ఖదీర్ బాషా, షబ్బీర్ బాషాను అరెస్టుచేయడం అన్యాయమని, ఈ హత్యతతో తమ కుమారులకు ఎలాంటి సంబంధం లేదని గుల్జార్‌బీ, ఖాదరవల్లి పేర్కొన్నారు. ఆదివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద వారు విలేకరులతో మాట్లాడుతూ హత్య సమయంలో తమ పెద్ద కుమారుడు షబ్బీర్ బాష , ఉపాధ్యాయుడు చిన్న కుమారుడు ఖదీర్ బాషా లేకపోయినా అనవసరంగా కేసులో ఇరికించారని అన్నారు. మొదటి సారి రాసిన ఎఫ్ఐఅర్ లో తమ కుమారుల పేర్లు లేవని, తొలి ఎఫ్ఐఆర్ లో ఉన్న కొందరి పేర్లు తొగించారనే అనుమానం కల్గుతోందని చెప్పారు. రెండో సారి మళ్లీ ఎఫ్ఐఆర్ రాసి ఏ1, ఏ2 లుగా తమ బిడ్డలను ఇరికించారని ఆరోపించారు. కేవలం పోలీసులను తమ కుమారులు విమర్శించారనే కక్షతో కేసులో ఇరికించారు అన్నారు. గతంలో తమకు ప్రాణహాని ఉందని పోలీసులకు రుక్సానా ఫిర్యాదు చేసినా కఠినంగా వ్యవహరించలేదని చెప్పారు. తమ కుమారులపై అక్రమ కేసులు ఎత్తేసి న్యాయం చేయాలని అధికారులను కోరారు.

కార్యకర్తల సంక్షేమానికి ప్రాధాన్యం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యతనిస్తూ, జనసైనికులనే కుటుంబంగా భావించే ఏకైక నాయకుడు పవన్ కల్యాణ్ అని జనసేన పార్టీ రాయల దక్షిణ కోస్తా సంయుక్త పార్లమెంటరీ కమిటీ సమన్వయకర్త రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ మైఫోర్స్ మహేష్ కితాబునిచ్చారు. నియోజకవర్గంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం జనసేన పార్టీ క్రియాశీలకు సభ్యత్వ నమోదు చేసుకున్న జనసైనికులు అందరికీ సభ్యత్వ నమోదు కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉద్దేశం జనసేన పార్టీ కార్యకర్తలు ఎవరైనా ప్రమాదవశాత్తు గాయపడినా వారికి ఆర్థిక సాయం చేసేందుకేనన్నారు. ప్రమాదవశాత్తు ప్రాణం కోల్పోయిన వారి కుటుంబానికి అండగా నిలవడం కోసం సుమారు రూ.5 లక్షల బీమా సౌకర్యం ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చిత్తూరు జిల్లా లీగల్ సెల్ ప్రెసిడెంట్ అమర నారాయణ, సందీప్ రెడ్డి, ఆంజనేయులు, రమణ, పవన్ అప్సర్, నికేష్ వీర, మహిళలు మల్లికా,శోభ, రూప,సునీత పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు తెలిపారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం పీలేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రసాద్ నర్సింగ్ హోమ్‌లో తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి వైద్య బృందం 90 మందికి కంటి పరీక్షలు చేసి, వారిలో కంటి ఆపరేషనన్ల కోసం 36 మందిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో అరవింద కంటి ఆసుపత్రి వైద్య బృందం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సురేంద్రనాథ్ రెడ్డి, ఉపాధ్యక్షులు పామిడి మాహేష్ గుప్త, కార్యదర్శి పురం సుబ్రమణ్యం, కోశాధికారి జయచంద్ర నాయుడు, సభ్యులు డాక్టర్ ప్రసాద్, సుధాకర్ రెడ్డి, సత్యం రెడ్డి, శశిధర్ రెడ్డి, నాగ బాలాజీ పాల్గొన్నారు.

27 మందికి కంటి ఆపరేషన్లు

రాయచోటి : మండల పరిధిలోని చెన్నముక్కపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరంలో 27 మందికి ఆపరేషన్లు చేశారు. నియోజకవర్గంతో పాటు రాజంపేట ,రైల్వే కోడూరు, యర్రావారి పాలెం, కేవీపల్లి, కలకడ, కలికిరి, పెద్దమండెం ,గుర్రంకొండ, కదిరి, ఎన్ పి కుంట, చక్రాయపేట తదితర ప్రాంతాల నుంచి వచ్చిన 50 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించిన వైద్యులు అందులో అర్హులైన 27 మంది రోగులకు ఆపరేషన్లు చేశారు. గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మంది కంటి రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు,అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చెన్నూరు అన్వర్‌బాష, ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, కంటి వైద్యులు సురేష్ బాబు ,భార్గవి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పీలేరు : కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

టిడిపికి విజయ సంకేతాలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పంచాయతీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు ఘన విజయం సాధించడం చూస్తుంటే రాబోయే ఎన్నికలలో టిడిపి విజయ సంకేతాలేనని రాజంపేట పార్లమెంట్ టిడిపి అభ్యర్థి గంటా నరహరి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజకవర్గంలోని సిద్ధవటం మండలం ఉప్పరపల్లి గ్రామంలో నుంచి పదవ వార్డు సభ్యురాలుగా పొట్టలక్ష్మీలీల, మాధవరం–1 గ్రామపంచాయతీ రెండవ వార్డు సభ్యురాలిగా బోడిచర్ల భాగ్యలక్ష్మి, నందలూరు మండలం లేబాక గ్రామంలో మూడవ వార్డులో నాగి వెంకటసుబ్బయ్య విజయం సాధించడం హర్షణీయమని అన్నారు. రాయచోటి మండలం శిబ్యాల పంచాయతీ12వ వార్డు నుంచి ఆశాది ఆదయ్య కూడా గెలుపొందడం రాష్టంలో ప్రజలు నాయకత్వ మార్పు కోరుకొంటున్నారనడానికి నిదర్శనమని తెలిపారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలోని గెలుపొందిన టిడిపి మద్దతుదారులకు ఈ సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికలకు ఇది తొలిమెట్టుగా భావిస్తున్నామని, నిరంకుశ వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజు దగ్గరలోనే ఉందన్నారు. రాబోవు రోజులలో పార్లమెంటు పరిధిలోని అన్ని నియోజకవర్గాలు ఇదేవిధంగా ఘనవిజయం సాధించి టిడిపి జెండా ఎగురవేయడం ఖాయమని తెలియజేశారు.

ఆయేషా విజయం స్ఫూర్తి దాయకం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆయేషాను సన్మానిస్తున్న అబ్దుల్‌కలీమ్

ఎపిపిఎస్‌సి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన ఆయేషా విజయం విద్యార్థులకు స్ఫూర్తిదాయకం కావాలని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. ఆదివారం స్థానిక ఉర్దూ అకాడమీ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో ఏపీపీఎస్సీ విజేత ఆయిషాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కలీమ్ మాట్లాడుతూ మదనపల్లెకు చెందిన ఆయేషా డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపీగా కావడం మదనపల్లె పట్టణానికే కాదు, అన్నమయ్య జిల్లాకే గర్వ కారణమన్నారు. విద్యార్థులు ఆమెను ఆదర్శంగా తీసుకొని ఒక లక్ష్యాన్ని నిర్ణ యించుకొని విద్యాభ్యాసాన్ని కొనసాగించి రాణించాలన్నారు. విజయం వెనుక తల్లిదండ్రులు అహ్మద్ బాషా, గౌసియా దంపతుల ప్రోత్సాహం ఎంతో ఎంతో ప్రశంసనీయమని అభినందించారు. రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ ఖాదర్ బాషా, జిల్లా వక్ఫ్ కమిటీ చైర్మన్ కరీముల్లా,రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ఖాన్ , స్థానిక ఉర్దూ అకాడమీ కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ ముబీనా మాట్లాడుతూ ఆయేషా కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయేషాను, ఆమె తల్లిదండ్రులను శాలువలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఇనాయతుల్లా, సలీమ్, ఉర్దూ అకాడమీ సిటిసి ఇన్‌ఛార్జి షరీఫ్, గ్రంథాలయాధికారి వాజీద్, సిబ్బంది షౌకత్ హుస్సేన్ , ఖాజా మొహియుద్దీన్, ముజీబ్,రఫీ, ఫయాజ్ మౌలానా, కంప్యూటర్ శిక్షణ విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న నాగలక్ష్మి, గ్రామస్తులు

పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన

ప్రజాశక్తి-నందలూరు

తమ కుమార్తె ఆచూకీ తెలపాలంటూ గుంటి నాగలక్ష్మి అనే మహిళ ఆదివారం నాగిరెడ్డి పల్లె గ్రామస్తులతో కలిసి పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుమార్తె జాహ్నవి శనివారం మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదని అదే రోజు పోలీసులకు ఫిర్యాదు చేశామని, ఎస్ఐ మహమ్మద్ అబ్దుల్‌జహీర్ కేసు నమోదు చేశారని తెలిపారు. ఆదివారం ఫిర్యాదుపై పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించగా పోలీసు సరైన సమాధానం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చేసేదేమిలేక స్టేషన్ ఎదుట గ్రామస్తులతో కలిసి ఆందోళన చేపట్టామన్నారు. ఆందోళనతో రోడ్డు కిరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న మన్నూరు సిఐ పుల్లయ్య హుటా హుటిన పోలీసు స్టేషన్ వద్దకు చేరుకొని బాధితులను సర్ది చెప్పి శాంతింప చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీలైనంత త్వరగా బాలిక ఆచూకీ కనుగొని తల్లిదండ్రులకు అప్పగిస్తామని తెలిపారు.

నేడు గుడిపల్లెలో పల్లెబాట

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండలంలోని బీరంగి పంచాయతీ గుడిపల్లి గ్రామంలో సోమ వారం పల్లెబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ రఘు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్య క్రమానికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి హాజరవుతారన్నారు. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా పల్లెబాట కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యంగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, వారి సమస్యలను తెలుసుకోవడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మండల అన్ని శాఖల అధికారులు, కార్యకర్తలు, గృహసారథులు, కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలన్నారు.

నిత్యావసర సరుకులు అందిస్తున్న అసోసియేషన్ నాయకులు

పేద ముస్లిం బాలురకు ఉచిత ఖత్నా

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాజంపేట వారి ఆధ్వర్యంలో పేద ముస్లిం బాలురకు ఉచిత ఖత్నా (వడుగులు) కార్యక్రమం ద్వారకా నగర్‌లో నిర్వహించారు. ఆదివారం ప్రముఖ డాక్టర్ ఇక్బాల్ పేద ముస్లిం బాలురకు వడుగులు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.జి ఇనాయతుల్లా బాలుర కుటుంబ యజమాని నూర్ రసూల్‌బి కుమారుడు అయినా నూర్ మహమ్మద్ ఆతిఫ్ అస్లాంకు ఉచితంగా ఒడుగులు చేయించి మందులతో పాటు ఒక ఎర్ర దుప్పటి, ఐదు కిలోలు గోధుమపిండి, కిలో చక్కెర, కిలో ఉద్ది బేడలు, అర కిలో నెయ్యి, ఒక లీటరు పామాయిల్ ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.జి ఇనాయతుల్లా మాట్లాడుతూ ఒడుగులు చేసిన గాయాన్ని ప్రతిరోజు వైద్యులు శు భ్రం చేసి గాయం మానేవరకు ఉచితంగా వైద్యం అందిస్తామని తెలిపారు. దాతల సహకారంతో ఉచితవడుగుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ముజఫర్ అహ్మద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ ఎస్ఎండి కరీం, మోసిన్ ఖాన్, కరీం, జానీ బాషాపురం జానీ, మిల్లర్ కరీం, షేక్ వాసిఫ్ పాల్గొన్నారు.

ఎస్‌హెచ్‌జి గ్రూపులకు సున్నా వడ్డీ మంజూరు

ప్రజాశకి- వీరబల్లి

మండలంలోని 48 స్వయం సహాయక సంఘాలకు వైఎస్ఆర్ సున్నా వడ్డీ మంజూరు అయినట్లు వైఎస్ఆర్ క్రాంతి పథం క్లస్టర్ కో-ఆర్డినేటర్ క్రిష్ణయ్య తెలిపారు.ఆదివారం సానిపాయ గ్రామ సమాఖ్య కార్యవర్గ సమా వేశం స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణంలో జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని 48 స్వయం సహాయక సంఘాలకు 2022 ఏప్రిల్ నుంచి 2023 మార్చి నెలలకు రూ 6.82 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ప్రభుత్వం విడుదల చేసిన రాయితీ వడ్డీ లను జీవనోపాదులకు విని యోగించు కోవాలన్నారు. సంఘాలు సమావేశాల ద్వారా అన్ని రకాల లావా దేవీ లు జరుపుకోవడం మంచిదన్నారు. కార్యక్రమంలో విఐఎ రెడ్డెయ్య, సమాఖ్య ప్రెసిడెంట్ అరుణ, హుస్సేన్‌బీ, కోశాధికారి భవాని, సభ్యులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

బ్రహ్మంగారిమఠం : పార్టీలకతీతంగా సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. మండలంలోని నేలటూరు పంచాయతీలో ఆదివారం నూతన సచివా లయాన్ని ఎమ్మెల్యే, మైదు కూరు వైసిపి సమన్వయకర్త శెట్టిపల్లి నాగిరెడ్డి ప్రారం భించారు. అనం తరం ఎమ్మెల్యే విలేకర్లతో మాట్లా డుతూ చంద్ర బాబుకు పిచ్చి పరాకాష్టకు చేరిం దన్నారు. 2019 ఎన్నికల్లో మైదుకూరు మండలం గంగాయపల్లె గ్రామంలో తనకు కేవలం రెండు ఓట్లు మాత్రమే వచ్చాయన్నారు. సంక్షేమ పథకాల ద్వారా గంగాయపల్లె గ్రామానికి రూ.19 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గంగయ్యపల్లెలోని 50 కుటుంబాలవారు వైసిపిలో చేరారన్నారు. 2024 ఎన్నికల్లో వైసిపి మళ్లీ అధికారంలోకి వస్తుందబ న్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి రామగోవిందరెడ్డి, ఎంపీపి వీరనారాయణరెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ మెంబర్ శంకర్‌రెడ్డి, సోమిరెడ్డి పల్లి సింగిల్‌విండో చైర్మన్ సుబ్బారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ

ఖాజీపేట : క్రైస్తవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఖాజీపేటలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఆర్.సి.యం చర్చి నుండి అంబేద్కర్ సర్కిల్, మన్నా చర్చి వరకు ర్యాలీ సాగింది. మణిపూర్‌లో చోటు చేసు కున్న మారణకాండ ఘట నను నిరసించారు. రాష్ట్ర మాల మహానాడు వైస్ ప్రెసిడెంట్ గున్నంపాటి వెంకటరమణ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు. ఇటాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో చర్చి ఫాదర్లు, దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అహంకారానికి వార్డు ఎన్నికల ఫలితాలే నిదర్శనం

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి అహంకారానికి వార్డు ఎన్నికల ఫలితాలే నిదర్శనమని టిడిపి ఇన్‌ఛార్జి జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక టిబి రోడ్డులోని తన కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో పంచాయతీ వార్డు ఎన్నికల్లో అహంకారానికి ప్రజల తిరుగుబాటుకు అభినందనలు తెలిపారు. రాజుపాలెం గ్రామంలో జరిగిన వార్డు ఎన్నికల్లో టిడిపి గెలవడం ఆనందదాయకమన్నారు.ప్రత్యర్థులు వెయ్యి ఇస్తే తాను వెయ్యి ఇస్తానని, రూ.2000 ఇస్తే తానూ రూ.5000 డబ్బు, పట్టుచీర, స్టూలు వార్డు ప్రజలకు తాయిలాలు ఇచ్చింది ఎవరో చెప్పాలన్నారు. 2024 శాసనసభ ఎన్నికల్లో బంగారు కమ్మలు, ఏసీలు, వేల డబ్బు ఇచ్చినా కూడా ప్రజలు ఇదే తీర్పును ఇచ్చి టిడిపికి ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తారని ప్రవీణ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ జేబీఉల్లా, బీసీ నాయకుడు తాటి శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

దోమల నివారణకు కృషి చేద్దాం

ప్రజాశక్తి-కలికిరి

స్థానిక జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో జిల్లా జాతీయ ఆరోగ్య మిషన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ లోకవర్ధన్ ఆధ్వర్యంలో ప్రపంచ దోమలు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సర్ రోనాల్డ్ రాస్ అనే బ్రిటీష్ మిల్టరీ డాక్టర్ మలేరియా జ్వరాన్ని కలుగ చేసే ప్లాస్మోడియం పరాన్న జీవులు ఆడ ఏనాపిలిస్ దోమల జీర్ణాశయంలో ఉన్నాయని గుర్తించారని అన్నారు. మలేరియా జ్వరాల వ్యాప్తి కి కారణం ఆడ ఏనాపిలుస్ దోమలే అని 1897 ఆగస్టు 20న సికింద్రాబాద్ నుంచి ప్రపం చానికి చాటి చెప్పాడని అన్నారు. అందుకనే ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపు మేరకు నిర్వ హించు కుంటున్నామని తెలిపారు. 1902లో సర్ రోనాల్డ్ రాస్‌కు నోబెల్ బహుమతి లభించిందన్నారు. మలేరియాపై ప్రజలకు అవగాహణ కల్పించేందుకు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి ఆరోగ్యవిద్యాధికారి మహ మ్మద్‌రఫీ ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికా ముజీ బ్‌బాషా, ఉపప్రధానోపాధ్యాయులు గాయత్రి, ఉపాధ్యాయులు మెడికుర్తి పిహెచ్‌సి సూపర్వైజర్ సారమ్మ, ఎఎన్ ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొ న్నారు. **ములకలచెరువు :** ప్రపంచ దోమల దినో త్సవం సందర్భంగా ముల కలచెరువులో ఆదివారం సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మాట్లాడుతూ వర్షాల వల్ల వర్షపునీరు రోడ్లు, గుంటల్లో నీరు నిల్వ ఉండడం వల్ల అక్కడ దోమలు వృద్ధి చెంది మలేరియా, టైఫాయిడ్,డెంగీ వంటి విషజ్వరాలు వ్యాప్తికి కారణ

ములకలచెరువు : ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు

మతున్నాయన్నారు. దోమలు వ్యాప్తిని అరికట్టేందుకు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **కలకడ :** మండలంలోని ఏర్కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధి కారులు కిషోర్‌కుమార్‌రెడ్డి, జవహర్ బాబు ఆధ్వర్యములో నిర్వహించారు. సర్ రోనాల్డ్ రాస్ అను ఒక బ్రిటీష్ మిల్టరీ డాక్టర్ మలేరియా జ్వరాన్ని కలుగ చేసే ప్లాస్మోడియం పరాన్న జీవులు ఆడ ఏనాపిలిస్ దోమలలో ఉన్నాయని గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్‌పిహెచ్‌ఇఒ జయరామయ్య, పిహెచ్‌ఎన్ సుబ్బరత్న, సూపర్ వైజర్ రెడ్డెమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ జమీల్, ఫార్మాసిస్ట్ షరీప్, ఇస్మాయిల్, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

దేశంలో ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, పీలేరు నియోజ కవర్గం కన్వీనర్ ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోరాజీవ్ గాంధీ 79వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ అమర్ రహే నినాదాలతో రాజీవ్ గాంధీని స్మరించుకుంటూ తను దేశానికి చేసిన సేవలను, త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప నాయకుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. దేశం కోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధమనే సందేశం ఇచ్చిన ఘనత గాంధీ కుటుంబానికే చెందిందన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వై.సురేంద్రరెడ్డి, మహబూబ్‌పీర్, ఎస్.ఎం.రఫీ, నూర్‌అహ్మద్, చలపతి, మహమ్మద్‌అలీ, నాగరాజు,రిటైర్డ్ పోస్టల్ ఆఫీసర్ చెన్న కేశవులు, మహమ్మద్, రజాక్ ఇంకా అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రాయచోటి** : రాజీవ్ గాంధీ ఒక శక్తివంతమైన రాజకీయ కుటుంబంలో పుట్టిన వ్యక్తి రాజీవ్ గాంధీ దివంగత ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ కుమారుడు, వారసుడు రాజీవ్‌గాంధీ అని కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు సిఎల్‌పి అల్లాబకాష్ అన్నారు. దివంగత ప్రధాని రాహుల్ గాంధీ 79నపుట్టినరోజు సందర్భంగా ఆదివారం పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి పుట్టిన రోజువేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్నకృష్ణ, జిల్లా ఆర్‌టిఐ చైర్మన్ అమీర్‌బాషా, దినకర్, మండల

మదనపల్లి : రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు నాగలత, ఖాదర్‌ఖాన్, ఉబేదుల్లా, వసీం పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిగమాల రమేష్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 79వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి గోసాలదేవి పాల్గొని రాజీవ్‌గాంధీకి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్‌సి సెల్ కన్వీనర్ ఎన్.శాంతయ్య, యువనాయకులు మన్నెంకృష్ణ, సిగమాలరవి, చిట్వేలి మండల నాయకులు నాగరాజు, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. **పీలేరు :** స్థానిక కోటపల్లి బిసి బాలుర వసతి గృహంలో రాజీవ్ గాంధీ 79వ జయంతిని ఎనఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్‌తేజ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పిం చారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాజంపేట పార్లమెంలు అధ్య క్షుడు సాయిసంపత్ కుమార్, అఖిల్, విద్యార్థులు పాల్గొన్నారు.

పేద క్రీడాకారులకు ప్రోత్సాహం


క్రీడాకారులకు చెక్కును అందిస్తున్న ముక్కా సాయివికాస్‌రెడ్డి

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

పేద క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందించడమే తమ లక్ష్యమని ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముక్కా రూపనంద రెడ్డి తనయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలలో జరిగిన కిక్ బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఎస్‌కె స్పోర్ట్స్ అకాడమీ తరపున 15 మంది పాల్గొని అందులో పది మంది జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. వీరు ఈనెలలో జార్ఖండ్‌లో జరుగుతున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారు. అందులో నలుగురు పేద పిల్లలకి ముక్కా రూపా నందరెడ్డి ఫౌండేషన్ ద్వారా వారిని అభినందించి రూ.50వేలు నగదు బహుమతిగా అందించారు. భవిష్యత్తులో పేద క్రీడాకారులను ఆదుకునేందుకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలతు తీసుక రావాలని సూచించారు. కోచ్ ఎస్‌కె మౌలా మాట్లాడుతూ ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారానే అకాడమీ నడపగలుగున్నామని అన్నారు. క్రీడాకారులకుఎంతో ప్రోత్సాహం అందిస్తున్నారని చెప్పారు. కార్యక్ర మంలో బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, సుబ్ర హ్మణ్యంరెడ్డి, ముక్కా వారి పల్లి సర్పంచ్ అరవ శ్రీధర్, సాలవరమణ రాజు, మహేష్, సురేష్, కిరణ్, వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి కపుల్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి చూపు పరీక్షలు నిర్వహించారు. ఆదివారం పీలేరు-చిత్తూరు మార్గంలోని అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 482 మంది విద్యార్థినులకు ఉచిత కంటి చూపు పరీక్షలు నిర్వహించి, కంటి చూపు సమస్య ఉన్న 60 మంది విద్యార్థినులను కంటి ఆస్పత్రికి సిఫార్సు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. మదనపల్లి వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్, మోటివేషనల్ స్పీకర్ వాసవియన్ క్రాంతి రేఖ బాలికలకు వారి భవిష్యత్తుకు ఉపయోగపడే విలువైన లక్ష్యాలు, వాటిని చేరుకునే గమ్యానికి దిశ, నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జోనల్ చైర్ పర్సన్ పామిడి జయచంద్ర, వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్ బాబు, ట్రెజరర్ కొత్తమాసి గోవర్ధన్ ప్రసాద్, వాసవి కపుల్స్ ప్రెసిడెంట్ ఆమూరి మహీధర్, సెక్రటరీ బొగ్గారపు వెంకట సురేష్, వాసవి కపుల్స్ చార్టెడ్ ప్రెసిడెంట్ గ్రంధి నరసింహులు, రాచపల్లి రాజేష్, మదనపల్లి ఎల్‌వి

విద్యార్థులకు కంటి చూపు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

ప్రసాద్ కంటి ఆస్పత్రి సమన్వయకర్త శ్రీనివాసులు, విజన్ టెక్నీషియన్స్ శ్రావణి, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బేబీకరుణ, హెల్త్‌ఇన్‌ఛార్జి ప్రమీల పాల్గొన్నారు.

డ్రాయింగ్, క్రాఫ్ట్ టీచర్స్‌ను క్రమబద్ధీకరించాలి

విజయలక్ష్మికి వినతి పత్రమిస్తున్న డ్రాయింగ్ అండ్ క్రాఫ్ట్ అసోసియేషన్ సభ్యులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

రాష్ట్రంలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న డ్రాయింగ్, క్రాఫ్ట్ టీచర్స్‌ను క్రమబద్ధీకరించాలని ఎపి రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బడిగింజలు విజయలక్ష్మికి వినతి పత్రం అందించినట్లు ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చౌడం బాబు తెలిపారు. పట్టణంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో విజయలక్ష్మి, చంద్రమౌళికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమను సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వద్దకు తీసుకువెళ్లాలని కోరామన్నారు. అనంతరం బడిగింజల విజయలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ 2009లో కాంట్రాక్టు ఉద్యోగులు అందరికీ జిఒ 31 ఇచ్చి డ్రాయింగ్ అండ్ క్రాఫ్ట్ టీచర్లను క్రమబద్ధీకరించారని గుర్తు చేశారు. డ్రాయింగ్ అండ్ క్రాఫ్ట్ టీచర్స్ సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తప్పక తీసుకు వెళతామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటేష్, వెంకటేశ్వర్లు, నర సింహులు, రామచంద్రుడు, నాగలక్ష్మి , కొండారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

కోదండ రాముని దర్శించుకున్న స్టేట్ ఇన్ఫర్మేషన్ కమిషనర్

ఒంటిమిట్ట : కోదండరాముడిని ఆదివారం స్టేట్ ఇన్‌ఫర్మేషన్ కమిషనర్ కట్టా జనార్ధన్ దర్శనం చేసుకున్నారు. ఆయనకు టిటిడి అధికారులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన్ను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఒంటిమిట్ట తహశీల్దార్ మాధవి లత, ఎస్ఐ మధుసూదన్‌రావు, ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్‌బాబు, టిటిడి అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

వార్డు ఎన్నికల్లో టిడిపి విజయం

ఒంటిమిట్ట (సిద్ధవటం) : సిద్ధవటం మండలం ఉప్పరపల్లి, మాధవరం వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల్లో టిడిపి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారు. మాధవరం గ్రామ వార్డు అభ్యర్థిగా పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ బలపరిచిన బొడిచర్ల భాగ్యమ్మ 26 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మొత్తం 417 ఓట్లు ఉండగా 309 పోలయ్యాయి. ఇందులో టిడిపికి 166 ఓట్లు రాగా వైసీపీకి 140 ఓట్లు, రెండు చెల్లని, ఒక ఓటు నోటాకు పడింది. ఉప్పరపల్లె గ్రామ వార్డు అభ్యర్థిగా పోటీ చేసిన తెలుగుదేశం పార్టీ బలపరిచిన పొట్ట లక్ష్మీ లీల 13 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది మొత్తం 150 ఓట్లు ఉండగా 106 పోలయ్యాయి ఇందులో టిడిపికి 56 ఓట్లు రాగా వైసీపీకి 43 ఓట్లు జనసేన పార్టీకి ఐదు ఓట్లు, రెండు ఓట్లు చెల్లనివిగా మిగిలిపోయాయి.

బస్సుయాత్ర జయప్రదం చేయండి

కడప అర్బన్ : 'మోడీని గద్దె దించుదాం-దేశాన్ని కాపాడుకుందాం, జగన్ ఏకపక్ష నిరంకుశ పాలన నుంచి రాష్ట్రాన్ని రక్షించుకుందాం' అని సిపిఐ చేపట్టిన బస్సుయాత్ర జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి చంద్ర పిలుపునిచ్చారు. ఆదివారం బస్సుయాత్ర పోస్టర్ సిపిఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సు యాత్ర ఈ నెల 30,31న కడపలో ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రమణ్యం, బసీరున్నిసా, సుబ్బరాయుడు, వేణుగోపాల్, బాదుల్లా, గంగా సురేష్, మునెయ్య, మైనుద్దీన్ పాల్గొన్నారు.

మహాశక్తి పథకం గురించి ప్రజలకు వివరిస్తున్న కస్తూరి విశ్వనాథనాయుడు

టిడిపితోనే మహిళా సాధికారత

ప్రజాశక్తి-చిట్వేలు

మహిళా సాధికారత టిడిపితోనే సాధ్యమని నియోజకవర్గ ఇన్‌ఛార్జి కస్తూరి విశ్వనాథనాయుడు పేర్కొన్నారు. మండల పరిధిలోని మైలపల్లి గ్రామం వడ్డేపల్లిలో మాజీ సర్పంచ్ తమ్మిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాశక్తి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వనాథనాయుడు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వస్తే చంద్రబాబు ప్రకటించిన మహాశక్తి కార్యక్రమంలో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ప్రతి కుటుంబంలో చదివే పిల్లలందరికీ సంవత్సరానికి 15 వేల చొప్పున నగదు, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ప్రతినెల రూ.1500 రూపాయలు అందిస్తారని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బుంగటవల రాజా, మహిళా నాయకురాలు అనిత దీప్తి, రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షురాలు వాణి, బాలకృష్ణ, పుల్లెల రమేష్, కొమ్మ శివ, లోకేష్ ,రవిరాజు, రాయపు చంద్ర మౌళి పసుపులేటి తిరుమలయ్య పాల్గొన్నారు.

పాఠశాల దారికి స్థల వితరణ

ప్రజాశక్తి-కలికిరి

మండలంలోని రెడ్డివారిపల్లికి చెందిన ఎంపిపి పాఠశాలకు వెళ్ళడా నికి దారికి స్థలం వితరణ చేసినట్లు ఎంపిడిఒ గంగయ్య, ఎంఇఒ కరీముల్లాలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పాఠశాలకు దారి లేకపోవడం తో సర్పంచ్ రెడ్డివారి ప్రతాప్ కుమార్‌రెడ్డి, ఎంపిడిఒ గంగయ్య ఎంఇఒ కరీముల్లాలు పిల్లలు ఇబ్బందికి గురవుతున్నట్లు దాతలు మూలింటి చంద్రశేఖర్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, గుర్రం వెంకటకృష్ణారెడ్డి, మూలింటి శివారెడ్డి, రెడ్డివారి అశోక్ కుమార్‌రెడ్డిలను కలసి పాఠశాలకు దారి గురించి చర్చించి వారి ద్వారా ప్రభుత్వ పాఠశాలకు దారి వితరణ చేయించినట్లు తెలిపారు. రాష్ట్ర గవర్నర్ తరపున ఎంఇఒ షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో దాతలు ఇచ్చిన స్థలాన్ని ప్రభుత్వ పాఠశాల పేరిట దారికి రాసి చ్చినట్లు పేర్కొన్నారు.

చలో విజయవాడకు ఎపిఎన్‌జిఒలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మదనపల్లి ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, ఉద్యోగస్తులు 50 మంది చలో విజయవాడ కార్యక్రమానికి బయలుదేరారు. ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ కౌన్సిల్ సమావేశాలకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మో హన్‌రెడ్డి హాజరై ఉద్యోగస్తుల సమస్యలు విని పరిష్కార మార్గాలు చూపుతారని అన్నారు. ఉద్యోగస్తులుకు మంచి జరుగుతుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. చలో విజయవాడ కార్యక్రమానికి మదనపల్లి ట్రెజరర్ ప్రసాద్‌నాయక్, ఎన్‌జిఒ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు విజయ కుమార్‌రెడ్డి, ఆదివెంకటేశ్వర్లు వెంకటరమణ, హెమపతి రెడ్డి, రెడ్డిప్రకాష్,పైపుల్ల , శివ కిషోర్, ప్రతాప్, భాను ప్రకాష్, కరీం, నరసింహారెడ్డి, గోవిందప్ప, కేశవ, గురురాజ్ వివిధ శాఖల ఉద్యోగస్తులు బయలుదేరారు.

లింగాల ఎస్ఐగా రవికుమార్

ప్రజాశక్తి - లింగాల

లింగాల ఎస్ఐగా రవికుమార్ ఆది వారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ రుషికేశ్వర్‌రెడ్డి కడప సైబర్ క్రైమ్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐ రవికుమార్‌ను బదిలీ చేశారు. ఈ సంద ర్భంగా ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్ వచ్చే ప్రతి బాధితునికి న్యాయం జరిగేలా చేస్తామన్నారు. మండల పరిధిలోని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తమ దృష్టికి తేవాలన్నారు.

పెండింగ్ నిధులు విడుదల

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక కడప-పులివెందుల, వేంపల్లె-గండి రోడ్డు విస్తరణలో బాధితులకు పెండింగ్‌లో ఉన్న రూ.14 కోట్ల నిధులను విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం బాధితుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిందని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న నిధులను మంజూరు చేసేందుకు సిఎం జగన్ దృష్టికి ఎంపీ అవినాష్‌రెడ్డి, కలెక్టర్, పాడా ఒఎస్‌డి కృషి చేశారన్నారు. మండలంలోని గిడ్డంగివారిపల్లె రిజర్వాయర్ కింద ముంపు నకు గురయ్యే భూములకు సంబంధించి రైతులకు నష్ట పరిహారం కింద రూ.8 కోట్లు, అలవలపాడు లిఫ్ట్ ఇరిగేషన్ కింద ముంపునకు గురయ్యే భూములకు సంబంధించి పరిహారం కింద రైతులకు రూ.2 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలో జమ అయిందని జడ్పీటీసీ పేర్కొన్నారు. రోడ్ల విస్తరణ సంబంధించి పూర్తిగా నిధులు మంజూరు కావడంతో అధికారులు పనులను త్వరితగతిన పూర్తి చేస్తారని చెప్పారు. రోడ్ల విస్తరణకు చెందిన పరిహారం అందిన బాధితులు తమ గృహాలను తొలగించాలని ఆయన కోరారు.

మాజీ సైనికోద్యోగులకు ఘన సన్మానం

పులివెందుల రూరల్ : ఆర్మీ విశ్రాంత సైనికోద్యోగులను ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ వైస్ మనోహర్‌రెడ్డి సత్క రించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ జాతీ య పర్వదినాల్లో సైని కుల త్యాగాలను స్మరించు కోవాలన్నారు. ముం దుగా మున్సిపల్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన 'నా భూ మి-నా దేశం' శిలా ఫల కాన్ని ప్రారంభించారు. హాజరైన విభిన్న ప్రతిభా వంతుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, భరత మాత ముద్దుబిడ్డలైన సైనికుల త్యాగాలను కొనియాడారు. అనంతరం సైనిక ఉద్యోగులు మాట్లాడుతూ తమను గుర్తించి సన్మానించిన ప్రభుత్వానికి, మున్సి పల్ కమిషనర్ నరసింహరెడ్డి, వైయస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కౌన్సిలర్లకు ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లి కిషోర్, దాసరి చంద్ర మౌళి, ఖాదర్, జగదీష్, లక్ష్మీప్రసన్న, భార్గవి, సుజాత, షాహిదా, రాజేశ్వరి, మాజీ సైనిక ఉద్యోగులు సి.ఆదినారాయణరెడ్డి, ఎమ్మెస్ సుబ్ర హ్మణ్యం, కె.గంగిరెడ్డి, వై శివశంకర్‌రెడ్డి, ఆర్.రంగేశ్వరరెడ్డి, పివి మహేశ్వర్‌రెడ్డి, ఎం.హర్షవర్ధనరెడ్డి, పి.గంగిరెడ్డి, ఆర్ .సుధాకర్ రెడ్డి, యు ప్రసాద్, పి.గంగాధర్ రాయల్ ఉన్నారు.

ఖాళీగా పోస్టులను భర్తీ చేయాలి

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ కార్యాలయం ఎదుట ఆదివారం డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్‌రాజ్ ప్లకార్డు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి గత తన పాదయాత్రలో అన్ని రంగాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేస్తామని, డిఎస్‌సి విడుదల చేస్తానని చెప్పి ఇప్పటివరకు ఎలాంటి పోస్టులు భర్తీ చేయలేదన్నారు. ఉన్నత చదువులతో ఉద్యోగాల్లేక వలస వెళుతున్నారన్నారు. మరికొందరు కూలి పనులకు వెళు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల సమ స్యలను అర్థం చేసుకొని అన్ని రంగాల్లో ఉన్న ఖాళీల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నిరసన కార్యక్రమంలో సురేష్, లక్ష్మీ, తేజ, ప్రసన్న పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

ప్రజాశక్తి-పులివెందుల రూరల్

యువత సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అర్బన్ సిఐ రాజు తెలిపారు. పులివెందులకు చెందిన వైసిపి విద్యార్థి విభాగం నాయకులు బీటెక్ పోరెడ్డి జశ్వంత్‌రెడ్డి (నాని) జన్మదిన వేడుకలు ఆదివారం ముద్దనూరు రోడ్డులోని విభిన్నప్రతిభావంతుల కార్యాలయంలో ఘనంగా నిర్వ హించారు. విభిన్నప్రతిభావంతుల నెట్వర్క్ అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐ రాజు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం నాని సమకూర్చిన వాటర్ క్యాన్లను 20 మంది విభిన్నప్రతిభావంతులకు సిఐ అందజేశారు. రఘునాథ్‌రెడ్డి మాట్లాడుతూ నాని ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో మరిన్ని ఉన్నతశిఖ రాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్, వైసిపి యూత్ నాయకులు యోహాన్, మహి, అనిల్, బషీర్, సిద్ధారెడ్డి పాల్గొన్నారు.